జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం , 24, జూన్ 2024 | 8 పేజీలు

## రాజన్నను దర్శించుకున్న హై కోర్టు జడ్జి



### పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని తెలంగాణ హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నందా ఆదివారం దర్శించుకున్నారు. అంతకుముందు జడ్జి కి ఆలయాచకులు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు . కోడె మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులుఆశీర్వచనం అందజేశారు. ఇక్కడ జిల్లా జడ్జి ప్రేమలత, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి సుజన ఆర్డిఓ రాజేశ్వర్, డి.ఎస్.పి నాగేంద్ర చారి, ఆలయ ఈవో రామకృష్ణ, ఏఈఓ బీ శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# జులై నెల నుంచి మహాలక్ష్మి మహిళలకు రూ. 2,500

**ప్రభుత్వం నుంచి ఏలాంటి పెన్షన్ లేని, కుటుంబంలోని, మహిళలకు మాత్రమే**



**శంకరపట్నం , జూన్ 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికా రంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. ఇప్పటికే కొన్ని అమలు చేస్తుండగా మరికొన్నింటినీ అమలు చేసేందుకు ఆఫీసర్లు విధివిధానాలపై కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ, ఎలక్షన్ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దఎత్తున ప్రాధాన్యత కల్పించారు. వీటిలో మహిళల ఖాతాలో ప్రతి నెలా రూ.2,500 జమ చేస్తామని ప్రకటించారు. 2లో..



5లో..

## రాజన్న ఆలయం.. వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

భక్తులకు వేగంగా దర్శనం అయ్యేందుకు చర్యలు
రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయాలి
ములవాగు పై వంతెన పనులు చేపట్టాలి
రాజన్న కోడెల సంరక్షణకు అన్ని ఏర్పాట్లు చేయాలి
వేములవాడలో రోడ్ల విస్తరణ పనులు త్వరగా మొదలు పెట్టాలి
సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
లిహాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):
వేములవాడ రాజన్న ఆలయం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.

## డీలర్ల వద్దే యథేచ్ఛగా
# పిడిఎస్ బియ్యం అక్రమ కొనుగోలు




2లో..

సుల్తానాబాద్, 23( ప్రజా జ్యోతి) : పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు డీలర్లే ప్రముఖ పాత్ర వహిస్తూ ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. యథేచ్ఛగా డీలర్ల వద్దే అక్రమ పిడిఎస్ బియ్యం వ్యాపారులు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి తీసుకు వెళ్తున్నా, సంబంధిత అధికారులు కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఇలా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ బియ్యం మాఫియా లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధిత అధికారుల అండదండలతోనే ఈ తథాగమంతా నడుస్తున్నట్లు తెలుస్తోంది.

**ఇష్టారాజ్యంగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా**

**ఇకనైనా రేషన్ డీలర్ల పైన అధికారుల పర్యవేక్షణ ఉంటుందా**

# డీలర్ల వద్దే యథేచ్ఛగా పిడిఎస్ బియ్యం అక్రమ కొనుగోలు

మొదటి పేజీ తరువాయి



పెద్దపెల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ ఓదెల సుల్తానాబాద్ మండలాలలో అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని హుజురాబాద్ జమ్మికుంట వీణవంక లో. పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం డీలర్ల వద్దనుండే జోరుగా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులు కుమ్ముక్కై ఎంతో కొంత రేషన్ లబ్ధిదారులకు అప్పజెప్పడం చూస్తుంటే, అధికారులు ఏం చేస్తున్నారో తెలియని అయోమయంలో ఉన్నారు. వాస్తవంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్ధిదారుడు డీలర్ల వద్దనుండే తనకు రావలసిన బియ్యాన్ని తీసుకొని పోవాల్సి ఉన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఓ బడ వ్యాపారి రేషన్ డీలర్లు అక్రమ పిడిఎస్ బియ్యం వ్యాపారులతో కుమ్ముక్కు కావడంతో ఈ తతంగం అంతా జరుగుతోందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు డీలర్లు అక్రమంగా కుమ్మక్కు కావడంతో అసలు రేషన్ దార్లకు బియ్యం లేకపోవడంతో వచ్చేనెల ఇస్తామంటూ చెప్పడం గమనార్హం. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ తథాంగం జరుగుతుంది. మండలంలోని అన్ని రేషన్ డీలర్లే అక్రమ రేషన్ బియ్యం వ్యాపారులతో కుమ్ముకు కావడమే ఇందుకుప్రధాన కారణం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా పర్యవేక్షణ అధికారులు పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా తగు చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# జూలై, నెల నుంచి మహాలక్ష్మి మహిళలకు రూ.2,500

మొదటి పేజీ తరువాయి

విశ్వసనీయమైన సమా చారం మేరకు ఈ స్కీంను జూలై నెల నుంచి ప్రారంభించనున్నట్టు తెలిసింది. అతి త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమా చారం. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, త్వరలో ఈ స్కీమ్ ప్రారంభిస్తామని పలు సందర్భాల్లో పేర్కొన్న సంగతి విదితమే. ఈ పథకం అమలుకు సంబంధించి అధికారులు ఇప్పటికే మార్గదర్శకాలను సిద్ధం చేశారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళా అకౌంట్లో నెలనెలా రూ.2,500 జమ కాను న్నాయి. ప్రభుత్వం నుంచి ఎలాంటి పెన్షన్లు పొందని కుటుంబా ల్లోని మహిళలకు మాత్రమే నగదు అందేలా నిబంధన లు తీసుకొస్తున్నట్టు సమా చారం. ఈ స్కీమ్ ద్వారా లబ్ధి పొందాలనుకునే వారికి ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టింది. దరఖాస్తుదారు తెలంగాణ నివాసియై వుండాలి. తప్పనిసరిగా కుటుంబానికి స్త్రీ యాజమని అయి ఉండాలి. అలాగే బీపీఎల్ కుటుంబానికి చెందినవారై ఉండాలి. దరఖాస్తుదారు తప్పని సరిగా వివాహం చేసుకోవా లి. ఒక కుటుంబం నుంచి ఒక మహిళ మాత్రమే పథకం ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుంది. దరఖాస్తుదారు కుటుంబం సంవత్సరానికి రెండు లక్షల కంటే తక్కువ కుటుంబ ఆదాయం కలిగి ఉండాలి. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటోంది. ఈ స్కీంపై సీఎం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవడమే మిగిలి ఉంది. సమాజంలో మహిళలకు సాధికారత, ప్రోత్సాహం అందించడమే 'మహాలక్ష్మి' పథకం లక్ష్యం గా ప్రభుత్వం భావిస్తోంది. స్త్రీని శక్తిమంతం చేయడమే కాకుండా వారిని ఆర్థికంగా స్వతంత్రులను చేయడం ద్వారా వారి జీవన నాణ్య తను మెరుగుపరు స్తాయనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు, వారి జీవన శైలిని మెరుగు,పరచు,కోవ డం,తో పాటు ఆర్థిక స్థిరత్వా న్ని పొందడం, తద్వారా పేదరికాన్ని తగ్గించొచ్చ,నే ఆలోచనతో ఈ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకురార్పణ చేసింది.

# వీర వనితలూ.... మీకు హ్యాట్సాఫ్

## కబేళాకు తరలిస్తున్న గోవులను అడ్డుకున్న మహిళలను అభినందించిన బండి సంజయ్

## వారితో కలిసి భోజనం చేసిన బండి సంజయ్

## మీ పోరాటం... అందరికీ స్పూర్తిదాయమని కితాబు




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** గోమాతలను కబేళాకు తరలిస్తున్న మూకలను వీరోచితంగా అడ్డుకుని పోలీసులకు పట్టిచ్చిన మహిళలు వనిత మైథిలీ, సునీతలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. "వీర వనితలూ.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా గోవులను కాపాడిన మీకు హ్యాట్సాఫ్"అంటూ కితాబిచ్చారు. జూన్ 15న ఓల్డ్ మలక్ పేటలోని రెండు వాహనాల్లో గోమాతలను తరలిస్తుండగా ఈ మహిళలు ఆ రెండు వాహనాలపైకి ఎక్కి అడ్డుకున్న సంగతి తెలిసిందే. దాదాపు 200 మంది మూకలు వారిని బూతులు తిడుతూ దాడి చేసేందుకు యత్నిస్తూ భయభ్రాంతులకు గురిచేసినా భయపడకుండా పోలీసులు వచ్చేదాకా ఆ వాహనాలను ఆపడం, ఈ సంఘటనను కొందరు వీడియో తీయడంతో పెద్ద ఎత్తున వైరల్ అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న బండి సంజయ్ కుమార్ వారితో ఫోన్ లో మాట్లాడి కుటుంబ సభ్యులతో కలిసి హిమాయత్ నగర్ కు రావాలని కోరారు. వారు వచ్చాక శాలువా కప్పి ' మీ పోరాటం భేష్' అంటూ సత్కరించారు. మీ ధైర్యం, సాహసం ఇతర మహిళలతోపాటు యువత అందరికీ ఆదర్శం. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చట్టపరిధిలో గోమాతలను రక్షించడం అభినందనీయం'అని పేర్కొన్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేస్తూ వారి కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన ఈ మహిళలు ప్రస్తుతం మలక్ పేటలో నివసిస్తున్నారు. వీరి కుటుంబం ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఉత్తమ రైతు అవార్డులను కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా వనిత మైథిలీ మాట్లాడుతూ "దేశంతోపాటు విశ్వమంతా బాగుండాలంటే గోజాతి సురక్షితంగా ఉండాల్సిందే. గోమాతలకు హాని చేస్తే మనకు మనం హాని చేసుకున్నట్లే. ఈ ఉద్దేశంతోనే తాము గోవులను కబేళాకు తరలిస్తున్న విషయం తెలుసుకుని అడ్డుకున్నాం' అని పేర్కొన్నారు.



# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కోనరావుపేట, జూన్ 23 (ప్రజా జ్యోతి):** రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఆదివారం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీని అమలు చేస్తూ తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని రేవంత్ రెడ్డి మరోసారి రుజువు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు, నిరుపేద ప్రజలకు పక్షపాతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోకిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కెతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొట్టె రుక్మిణి,జిల్లా కార్యదర్శులు కచ్చాకాయల ఎల్లయ్య, తాల్లపల్లి ప్రభాకర్,నాయకులు పెంతాల శ్రీనివాస్, రాస రవీందర్, మానుక సత్యం,అజీమ్ పాషా,సదానందం, మందాల లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ కో ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు



**శంకరపట్నం, జూన్ 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం ట్రాన్స్ కో ఉద్యోగులకు 3 శాతం డీఏను పెంచుతూ సీఎండీ రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. గత జనవరి 1 నుంచి ఇది అమల్లోకి రానుంది. ప్రస్తుతం ఉద్యోగులకు 8.7 శాతం డీఏ ఇస్తుండగా, జూన్,నెల నుంచి 11.7 శాతం అమలు కానుంది. ట్రాన్స్ కో నుంచి పెన్షన్ తీసుకునే వారికీ 3శాతం పెంపు వర్తిస్తుంది. జనవరి నుంచి మే వరకు ఉన్న బకాయిలను 11 వాయిదాల్లో ట్రాన్స్ కో ఉద్యోగులకు చెల్లిస్తారు. జూన్ నెల డీఏను జూలై, నెల జీతంతో కలిపి ఇస్తారు.

# సింగరేణి ప్రైవేటీకరణకు ప్రభుత్వాల కుట్ర

## పార్టీలకు అతీతంగా సింగరేణిని కాపాడుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి




**గోదావరిఖని , జూన్ 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటుకరించడానికి కుట్ర చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ ఆరోపించారు.ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విషయంలో రెండు ప్రభుత్వాల వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ టెండర్లకు మద్దతు ఇవ్వడానికి ఢిల్లీకి వెళ్లడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.బొగ్గు బ్లాక్ లకు వ్యతిరేకమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారం రాకముందు ఒకలా అధికారం వచ్చిన తర్వాత మరోలా మాట్లాడుతూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందని విమర్శించారు.సింగరేణి బ్లాకులు ప్రైవేట్ పరం కాకుండా సింగరేణి కార్మికులు ఏకమై ఒక తాటి పైకి రావాలని పిలుపునిచ్చారు.రామగుండం పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బొగ్గు బ్లాక్ లను ప్రైవేటుపరం చేయమని మాటలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు బొగ్గు బ్లాకులను వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించడంలో ఆంతర్యం ఏమిటని చందర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బొగ్గు బ్లాకులు వేలం కాకుండా పోరాడాలని సూచించారు.సింగరేణి ని ప్రైవేటు పరం చేస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. ఈ ప్రాంతంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా సింగరేణి ప్రైవేట్ పరం కాకుండా పోరాటం చేయాలని చందర్ విజ్ఞప్తి చేశారు .విలేకరుల ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, కుమ్మరి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, జాహెద్ పాషా, అనుముల కళావతి, పాలడుగుల కనకయ్య పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో మనుపోతు మృతి

**కోనరావుపేట జూన్ 23 ప్రజా జ్యోతి:** కుక్కల దాడిలో మనుపోతు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగలపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అడవి నుండి బయటకు వచ్చిన మనుపోతు ను కుక్కలు వెంబడించి కరిచాయని, బెదిరిపోయిన అటవీ జంతువు గ్రామ సమీపంలోని సమ్మక్క గద్దెల వద్ద చెట్ల పొదలో ఇరుక్కుపోయింది. ఇదే విషయాన్ని గ్రామస్తులు ఉదయాన్నే అటవీ శాఖ అధికారులకు తెలిపినప్పటికీ ఆ సెక్షన్, బీట్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు స్థానికంగా ఉండక పోవడంతో సకాలంలో సంఘటన స్థలానికి చేరుకోలేక దానిని రక్షించే ప్రయత్న మేమి చేయకపోవడం వల్లనే మనుపోతు మృతి చెందిందని గ్రామస్తులు వాపోతున్నారు.



# ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ



– కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**– సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం**

**రామగిరి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** రైతులు తీసుకున్న రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు 2024 ఆగస్టు 15లోగా ఒకే విడతలో మాఫీ చేయాలని తెలంగాణ మంత్రివర్గం శుక్రవారం నిర్ణయించింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్య కాలవ్యవధిలో తీసుకున్న వ్యవసాయ రుణాలకు రుణమాఫీ వర్తించనుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో ఆర్థిక శాఖ త్వరలో ఉత్తర్వులు జారీ చేయనుంది. రుణమాఫీ అమలుకు రూ.31 వేల కోట్ల అవసరమవుతాయని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలుపై ప్రధానంగా చర్చించారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలను ఆగస్టు 15లోగా మాఫీ చేయాలన్న ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపాగా రుణమాఫీకి అర్హత కలిగిన రైతుల జాబితాలు బ్యాంకుల నుంచి సేకరించాల్సి ఉందన్నారు. మొత్తం రూ.31 వేల కోట్లు అవసరమవుతుందని ప్రాథమిక అంచనా... గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం విడతలు విడతలుగా రూ.28 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాత్రమే మాఫీ చేయగా, 2018లో రూ16 వేల కోట్లు, ఆ తర్వాత 2023లో రూ.12 వేల కోట్ల రుణమాఫీ అమలు చేసింది. రైతు భరోసాపై రకరకాల చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఆ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విధివిధానాల రూపకల్పనకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సభ్యులుగా ఏర్పాటైన మంత్రివర్గ సబ్‌కమిటీ జులై 15లోగా ప్రభుత్వానికి నివేదిక అందించనుంది.



**ఏకకాలంలో 2లక్షల రుణమాఫీపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు**

ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో ప్రకటించడం పట్ల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రోడ్డ బాపు, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, నాయకులు కాటం సత్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం సెంటినరీ కాలనీలోని మార్కెట్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబుల చిత్రపటానికి పారాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసుకోని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వానికి భారం అని తెలిసినా ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. రూ. 31 వేల కోట్ల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు. డిసెంబర్ 12వ తేదీ 2018 నుంచి డిసెంబరు 9, 2023 వరకు రుణాలు తీసుకున్న వారు అర్హులన్నారు. ఏక కాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీ గతంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీని అమలుపరుస్తున్నారన్నారు. మంథని ఎమ్మెల్యేగా ఎన్నికైన దుద్దుల శ్రీధర్ బాబు, మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా రెండు లక్షల రుణమాఫీ అంశాన్ని రైతుల హామీగా మేనిఫెస్టోలో చేర్చి, రుణమాఫీ అమలు మంత్రివర్గ ఉప సంఘంలో సభ్యునిగా రాష్ట్ర రైతులందరికీ మేలు చేసే విధంగా ప్రముఖ పాత్ర పోషించడం మంథని ప్రాంత ప్రజలు గర్వించదగ్గ విషయమాన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొప్పుల గణపతి, చింధం మహేష్, తీగల స్వప్న, కొట్టే సందీప్, మాజీ ఎంపిటిసి ముస్త్యాల శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మాజీ జెడ్పిటిసి మైదం భారతీ వరప్రసాద్, ఐఎన్టియుసి ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, నాయకులు కల్వల శంకర్, సందేల కుమార్, ఉడుత శంకర్, మేకల సదానందం, మురళి కృష్ణ, గొట్టేముక్కల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మున్నూరు కాపు సంఘ భవనానికి శంఖుస్థాపన

**రూ.50 లక్షల నిధులు మంజూరు చేసిన జడ్పీ చైర్ పర్సన్**

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 23( ప్రజాజ్యోతి ) :** జగిత్యాల జిల్లా తిప్పన్నపేట్ గ్రామ శివారులో నిర్మించనున్న జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత – సురేష్ ఆదివారం శంఖు స్థాపన చేశారు. జిల్లా అధ్యక్షులు ఓడ్నాల రాజ శేఖర్ అధ్యక్షతన ఈ శంఖు స్థాపన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ నుండి డిఎంఎఫ్.టి నిధుల ద్వారా రూ.50 లక్షలు జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి కేటాయించడం పట్ల జిల్లా మున్నూరు కాపులు అంతా జడ్పీ చైర్ పర్సన్ ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత – సురేష్ మాట్లాడుతూ ఒక రైతు బిడ్డగా, ఒక మున్నూరు కాపు కులస్తురాలుగా నేను మన కుల సంఘం బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాల కతీతంగా నన్ను జగిత్యాల నుండి జడ్పీటిసి గా గెలిపించి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా నియమించడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను అని పేర్కొన్నారు. జిల్లా అధిక జనాభా కలిగి ఉన్న మనకు వచ్చిన అవకాశంతో జిల్లా వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా సేవలు అందించామని తెలిపారు. జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం, కళ్యాణ మండపం నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు కలిసి కట్టుగా అందరం కృషి చేద్దామని ఆమె పిలుపు నిచ్చారు. సభాధ్యక్షులైన జిల్లా అధ్యక్షులు ఒడ్నాల రాజ శేఖర్ మాట్లాడుతూ కుల సంఘం ఏర్పాటుకు, కళ్యాణ మండపం, భవన నిర్మాణం లకు కులాల కతీతంగా కూడా ఆర్థిక సహాయం అందజేసిన వారి వివరాలు ప్రకటించారు. వారందరికి జిల్లా సంఘం పక్షాన ఆయన





కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కులస్తులంతా సహకరిస్తే మరింత కులాభివృద్ధికి, సంఘాల బలోపేతానికి గ్రామాల వారీగా, మండలాల వారీగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ రమణ, దావ సురేష్, రాచకొండ శ్రీరాములు, గోవిందుల రాజన్న, హరి అశోక్ కుమార్, పుప్పాల అశోక్, సొల్ల భీమన్న,సంఘి శేఖర్, సంగి నర్సయ్య, చుక్క గంగారెడ్డి, పడాల జలపతి, రాజిరెడ్డి, బండారి విజయ్, కొలగాని మధు సుదన్, వజ్రక్క, చీటి లక్ష్మి నారాయణ, అయ్యేరీ సుధాకర్, లైషెట్టి నారాయణ, దావా శేఖర్, అత్తినేని గంగారెడ్డి, లైశెట్ట్ వెంకట్, జంగిలి చంద్రమౌళి, పల్లికొండ మహేష్, తేలు రాజు, నత్తి రాజ్ కుమార్, కోల శ్రీనివాస్, గాండ్ల స్వామి, ఆరే మల్లేష్, పోచంపేట్ నరేష్, చిట్ల అంజన్న, మహిపాల్ తదితరులు ఉన్నారు.

## రామగుండం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



**త్వరలోనే పనులు ప్రారంభం**

**అనుబంధ పరిశ్రమలతోనే ఉద్యోగ,ఉపాధి యువత ఏర్పాటు కు ముందుకు వస్తే అన్ని విధాలుగా సహకరిస్తాం**

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**గోదావరిఖని , జూన్ 23 (ప్రజాజ్యోతి):** రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్టు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పునరుద్ఘాటించారు .ఆదివారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని తాము చేతుల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. దీనిలో భాగంగానే ఈ ప్రాంతంలోని వివిధ అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని ,త్వరలో అన్ని పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు .రూ.30 కోట్లతో లక్ష్మీ నగర్ వ్యాపార కేంద్రం అంతర్గత డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ సిస్టంతో పనులు ప్రారంభించి సుందరీకరిస్తామన్నారు. రూ.20 కోట్లతో 50 డివిజన్లలో అంతర్గత రోడ్లు,రూ.10కోట్లతో ప్రధాన రోడ్లు,రూ.10కోట్లతో పెద్ద కాల్వలు,5కోట్లతో వాటర్ సప్లై, మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి రూ.2 కోట్లతో అన్ని అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయ్యాయని చెప్పారు. అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేస్తేనే ఈ ప్రాంతంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.ఇందుకోసం ఈ ప్రాంతంలోని వ్యాపారస్తులు, యువకులు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని ,ప్రభుత్వం తరఫున తాము అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టడంతో సరిపుచ్చుకున్నదని ఎద్దేవా చేశారు .తాము మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి , బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కొలిపాక సుజాత , తిప్పారపు శ్రీనివాస్ ,ముస్తఫా ,యుగేందర్ ,బొమ్మక రాజేష్, నాజీముద్దీన్ పాల్గొన్నారు.

## మారెమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుభిక్షంగా వుండాలి



**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా. పేట భాస్కర్**

**కోరుట్ల జూన్ 23 (ప్రజాజ్యోతి):** వర్షపు జల్లుల ప్రారంభం నుండే గ్రామ దేవతలను పూజించడంలో ప్రజలు ముందుంటారని అందులో భాగంగా మారెమ్మ తల్లి చల్లని దీవెనలతో ప్రజలను సుభిక్షంగా వుంచాలని కోరుతూ తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మారెమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని మాదిగ, మాల కుల సంఘాల ఆద్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు ఊరేగింపుగా బోనాలతో వెళ్లి మారెమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈవేడుకల్లో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ పూర్వీకుల నుండి ఆనవాయితీగా కొలుస్తున్న మారెమ్మ దేవత కోరిన కోరికలు తీర్చడంలో ప్రసిద్ధి గాంచిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కుల సంఘ అధ్యక్షులు శనిగారపు రాజేష్, మోర్తాడ్ రాజశేఖర్, చిట్యాల ప్రభాకర్, చిట్యాల శ్రీనివాస్, చెట్పల్లి లక్ష్మణ్, కంబ నంది, పసుల కృష్ణ ప్రసాద్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

## నగరంలో కేంద్ర మంత్రి బండి సంజయ్

### ఇంటిని ముట్టడించిన విద్యార్థి సంఘాల నాయకులు




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థులు భవితవ్యంపై నోరు మెదపని బండి సంజయ్ కి కేంద్ర మంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. నీట్ యూజీసీ పరీక్షా అంశంపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడకపోవడం, కేంద్ర మంత్రులు స్పందించక పోవడాన్ని నిరసిస్తూ కరీంనగర్ విద్యార్థి, యువజన సంఘాల నేతలు నేడు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించగా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. నగరంలోని జ్యోతి నగర్ లో గల బండి సంజయ్ ఇంటి ముట్టడికి యత్నించిన విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు తర లించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్ తో పాటు ఎస్ఎఫ్ఐ ఏఐ ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ కు మత తత్వ రాజకీయాలపై, వేద్వేష ప్రసంగాలపై ఉన్న శ్రద్ధ, లక్షలమంది విద్యార్థుల భవిష్యత్తుపై లేకపోవడం సిగ్గుచేటన్నారు. నీట్ పేపర్ లీకేజీ అంశంపై ప్రధాని ఎందుకు స్పందించడం లేదో బండి సంజయ్ స్పష్టం చేయాలని, పరీక్ష నిర్వహణలో విఫలమైన కేంద్రవిద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన న్ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని, పరీక్ష నిర్వహణలో పారదర్శ కత లేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను రద్దు చేయాలని కోరారు. పక్షం రోజుల్లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే ఎస్ ఎఫ్ యు ఐ పక్షాన పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని, కేంద్ర మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఈయూఐ, ఏఐఎస్ఎఫ్.ఎస్ఎఫ్, పీడీఎస్ యూఎస్, ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ, పీవైఎల్ఎం నాయకులు సాయి రాంప్రసాద్ డి.అనిల్ అల్లం సాయి సనత్ రాపోలు అనిల్ విష్ణు దిలీప్ ఈశ్వర్ విజయ్ కన్నయ్య శ్రీనివాస్ ప్రశాంత్ విజయ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికే ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ

**– సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం**
**– మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి**



**రామగిరి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** రైతు సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీని చేస్తోందని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీలోని మార్కెట్ చౌరస్తాలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. రైతుకు రెండు లక్షలు రుణమాఫీ చేయడం వల్ల అప్పుల్లో కూరుకున్న రైతులకు మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గందరగోళంగా రెండు దఫాలుగా 28వేల కోట్ల రూపాయలని మాత్రమే రుణమాఫీ చేసిందని, స్పష్టమైన కార్యచరణ లేకుండా గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ విధానాల వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. గత ప్రభుత్వ మాదిరి కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కనకయ్య, గొట్టేముక్కుల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హరిత హారం ఇక వన మహోత్సవం పేరు మార్పు

**శంకరపట్నం, జూన్ 23 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రం,లోకాంగ్రెస్ ప్రభుత్వం హరిత,హారం పేరు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. మొక్కలు పెంచే ఈ కార్యక్రమాన్ని ఇక నుంచి 'వన మహోత్సవం' పేరుతో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు బీ,ఆర్,ఎస్ ప్రభుత్వ హయంలో ఈ కార్యక్రమాన్ని 'తెలంగాణకు హరిత,హారం' పేరుతో నిర్వహించేవారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో పేరు మార్చారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో కాం,గ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వన మహోత్సవం పేరుతోనే పచ్చదనం పెంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. 1950లో ఈ కార్యక్రమం ప్రారంభం కాగా..75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో తాజా కార్యక్రమానికి 'వజ్రోత్సవ వన మహోత్సవం'గా రాష్ట్ర ప్రభుత్వం కొత్త పేరు పెట్టింది. తెలంగాణ వ్యాప్తంగా మొక్కలు నాట,డంతో పాటు వాటి సంరక్షణకు సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి కాంగ్రెస్, ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా, రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ, స్టీ,రింగ్ కమిటీలను కొత్తగా నియమిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా సమన్వయ కమిటీకి కలెక్టర్ ఛైర్మన్ గా వ్యవ,హరిం చనున్నారు. ఈ కమిటీలో 10 మంది సభ్యులు ఉంటారు. అలాగే రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీకి అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి ఛైర్మన్,గా వ్యవహరించ,నుండగా.. ఎనిమిది మంది ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారు. అయితే ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ ప్రభుత్వానికి అనుకూలంగా పలు అభివృద్ధి కార్యక్రమాల గత పేర్లు మార్చడం ప్రజలను అయోమయానికి గురిచేస్తుంది.

# అఖండ భారతవని కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ

## బలిదాన్ దివస్ వేడుకల్లో బిజెపి నేతలు

## బొంతల కళ్యాణ్ చంద్ర, దురిశెట్టి సంపత్





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** జమ్మూ కాశ్మీర్ స్వేచ్ఛ , స్వాతంత్రం కోసం, అఖండ భారత వనికోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ , ప్రముఖ పార్ల మెంటేరియన్, జాతీయ వాది, మాజీ కేంద్రమంత్రి, జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శేటి సంపత్ కొనియాడారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని 133, 134 పోలింగ్ బూత్ లో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ముందుగా స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో చెట్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిభజించు, పాలించు.. అనే కుహనా రాజకీయాలను శ్యామ ప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించారన్నారు. ఒకే దేశం ఒకే జెండా , ఒకే దేశం ఒకే ప్రధాని , ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఉండాలని వాటిని సాధించే క్రమంలో అఖండ భారతవని కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన ప్రాణ త్యాగం వృధా పోలేదని, ఇవాళ జమ్ముకశ్మీర్ కు స్వేచ్ఛ లభించిందని.. ఆర్టికల్ 370 రద్దుతో ఆయన కల సాకారమైందన్నారు. ముఖ్యంగాజమ్ముకశ్మీర్ కు స్వేచ్ఛా, స్వాతంత్య్రం కోసం సాగిన ఉద్యమంలో 1953 మే 11న అరెస్ట్ అయిన ముఖర్జీ జూన్ 23, 1953లో పోలీసులు కస్టడీలోనే ప్రాణత్యాగంచేశారన్నారు.స్వాతంత్య్రం వచ్చిన తొలిదశలో ఓ గొప్ప దేశభక్తుడు , భరతమాత ముద్దుబిడ్డ శ్యామ ప్రసాద్ ముఖర్జీని కోల్పోయిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో 133 ,134 బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, నాగరాజు, నరసింహులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సంతాపం



**రామగిరి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ఆదివారం పేట గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎలువాక వెంకన్న కుటుంబాన్ని ఆదివారం మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వెంకన్న కుటుంబానికి అండగా ఉంటామని భారోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మైదం బుచ్చయ్య, మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం, మాజీ ఎంపీటీసీ కన్నూరి నర్సింగ రావు, ఎలువాక శ్రీనివాస్, వేపచెట్టు చందు, ఎలువాక మల్లయ్య, కుటం వెంకటేష్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి.. సహాయ మంత్రికి తేడాలేంటి

**శంకరపట్నం, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** ఓటర్ల, తీర్పుతో ఎన్నుకోబడిన నాయకులు సీనియర్లు క్యాబినెట్ హోదాలో ఉంటారు.. తమకు కేటాయించిన ఆయా మంత్రిత్వ శాఖలకు వీరు నేతృత్వం వహిస్తారు. క్యాబినెట్ మంత్రి ఆధ్వర్యంలోని ఆ శాఖ పరిపాలన వ్యవహారాలు కొనసాగుతాయి. అయితే కేంద్ర మంత్రుల విధుల నిర్వహణలో వీరికి సహాయ మంత్రులు అంటే మినిస్టర్ ఆఫ్ స్టేట్స్ సహకరిస్తుంటారు. పని విభజనలో భాగంగా ఆ శాఖ పరిధిలోని కొన్ని ప్రధాన విభాగాల బాధ్యతలను క్యాబినెట్ మంత్రి వీరికి అప్పగిస్తారు. సహాయ మంత్రులు ఏ పని చేసినా ఎలాంటి నివేదన తయారు చేసినా క్యాబినెట్ మంత్రికే నివేదిస్తారు. స్వతంత్ర హోదా పొందిన సహాయ మంత్రులు తమ శాఖలను స్వతంత్రంగా నిర్వహిస్తారు. సాధారణంగా ఇలాంటి శాఖల పరిధి తక్కువగా ఉంటుంది. ఆ శాఖకు చెందిన పాలన నిర్ణయాల్లో పూర్తి నిర్ణయాధికారం వీరికి ఉంటుంది. తమ శాఖ నివేదికలను వీరు నేరుగా ప్రధానమంత్రికి నివేదిస్తారు. క్యాబినెట్ ర్యాంక్ మంత్రులతో పోలిస్తే రెండు రకాల సహాయ మంత్రుల హోదా పొందే సౌకర్యాలు భత్యాలు తక్కువగా ఉంటాయి.. సహాయ మంత్రులు, మంత్రిమండలి సమావేశాలకు మినహా క్యాబినెట్ సమావేశాలకు హాజరు కారు. క్యాబినెట్ మీటింగ్ ఎజెండాలో స్వతంత్ర హోదా పొందిన సహాయ మంత్రుల శాఖలకు సంబంధించిన అంశాలు ఉంటే వారు హాజరవుతారు. లేదంటే వారు క్యాబినెట్ మీటింగ్ కి హాజరు కారు. ప్రోటోకాల్ ప్రకారం సహాయ మంత్రులకు శాఖ సంబంధిత నిర్ణయాలు ఆయా శాఖల కార్యదర్శులు తెలియజేస్తారు. పార్లమెంట్ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో క్యాబినెట్ మంత్రి అందుబాటులో లేకుంటే ప్రభుత్వం తరపున ఆ శాఖ సహాయ మంత్రి జవాబులు ఇచ్చే అవకాశం ఉంటుంది.

## బిజెపి వ్యవస్థాపకులు

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ కి నివాళులు

**శంకరపట్నం, జూన్ 23 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆదివారం,బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దసారపు నరేందర్, శక్తి కేంద్ర ఇన్చార్జులు పల్లె శివారెడ్డి, రాసమల్ల శ్రీనివాస్, బొజ్జ సాయి ప్రకాష్ వడ్లకొండ రాజేందర్ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు, బిజిలి సారయ్య, శివ, అరవింద్ పాల్గొన్నారు.



# సాయికిరణ్‌ను హత్య చేసిన నలుగురు నిందితుల అరెస్ట్

**కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ**



**ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్:** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలానికి చెందిన అనంతోజు సాయికిరణ్ (29) కు 2016 వ సంవత్సరంలో అనూష తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం బాబు ఆదర్శ్ (6), ఆరాధ్య (3) లు వున్నారు. వీరు గతంలో సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలోని ఒక కోళ్ల ఫారం నందు కూలీగా పనిచేస్తూ , అక్కడే కుటుంబంతో ఉంటూ జీవనం సాగిస్తుండేవాడు. అదే ఫారంలో పనిచేస్తున్న భార్యాభర్తలైన బట్టి శ్రీనివాస్ , బట్టి సునీత తో స్నేహం ఏర్పడింది. దానిని ఆసరాగా తీసుకున్న మృతుడు సాయికిరణ్, బట్టి సునీతతో అసభ్యంగా ప్రవర్తించేవాడని దీనికిగాను సాయికిరణ్ మరియు బట్టి శ్రీనివాస్ మధ్య గతంలో గొడవ కూడా జరిగిందని అందుకుగాను అక్కడ పని మానేసి మానకొండూరుకు వచ్చి ఒక సామిల్ నందు కూలీగా పనిలో చేరాడు. గత ఏప్రిల్ నెల 18న ఇంట్లో నుండి పనికని వెళ్లిన భర్త సాయికిరణ్ తిరిగి ఇంటికి రాలేదని మృతుడి భార్య అనంతోజు సునీత 28 మానకొండూరు పోలీసులకు, పనికి వెళ్ళొస్తానని ఇంటి నుండి వెళ్లిన భర్త సాయికిరణ్ ఇంటికి తిరిగి రాలేదని గతంలో జరిగిన గొడవలు కారణంగా బట్టి సునీత , బట్టి శ్రీనివాస్ లపై అనుమానం ఉన్నదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మానకొండూరు పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టారు. గత ఏప్రిల్ 18న ఇంట్లో నుండి పనికని బయటకెళ్లిన మృతుడు సాయికిరణ్ గతంలో పనిచేసిన సిద్దిపేటలోని పౌల్ట్రీ ఫారం వెళ్లాడని , అక్కడున్న బట్టి శ్రీనివాస్, సునీత తో గొడవకు దిగాడని, వారి మధ్య జరిగిన గొడవలో సాయికిరణ్ కు గాయమై రక్తస్రావమైందని, ఈ విషయం పౌల్ట్రీ యజమాని మృతుడి భార్య అనంతోజు అనూష కు ఫోన్ లో తెలిపాడని తేలింది. గొడవ అనంతరం నిందితులు ఇద్దరు అక్కడినుండి తమ స్వగ్రామమైన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం బరెగూడ గ్రామానికి వెళ్లిపోయారని తేలింది. అయినప్పటికీ మృతుడు బట్టి శ్రీనివాస్ , బట్టి సునీత లకు ఫోన్ కాల్స్ చేస్తూ వేదించ సాగాడని, విసిగిపోయిన దంపతులిద్దరూ మృతుడి అడ్డు తొలగించుకోవాలనుకున్నారని , పథకం ప్రకారం సునీతచే మృతుడు సాయికిరణ్ కు ఫోన్ చేసి దహెగాం కు పిలిపించారని, గత ఏప్రిల్ 19న సాయికిరణ్ రాత్రి సమయంలో అక్కడికి చేరుకోగానే ముందే వేసుకున్న పథకం ప్రకారం %ాా%1. బట్టి శ్రీనివాస్ (35), %ాా%2. బట్టి సునీత (30) , %ాా%3. తమ్మిడి గంగారాం (55) , %ాా%4. భీమంకర్ శ్యామ్ రావు (50) లు కర్రలతో విచక్షణారహితంగా దాడిచేసి అనంతోజు సాయికిరణ్ ను హత్య చేసారని, మృతదేహాన్ని అక్కడే చుట్టు పక్కల వున్న పాడుబడిన వ్యవసాయ బావిలోవడేసి మరునటి రోజు మహారాష్ట్ర కు పారిపోయారని తెలిందన్నారు. దాదాపు రెండు నెలలు శ్రమించి నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసి వారిపై 302, 201, 120-బి , రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి ఆదివారం నాడు నలుగురు నిందితులను గౌరవ న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా , గౌరవ మేజిస్ట్రేట్ వారికి 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించగా నిందితులను జైలుకు తరలించారని తెలిపారు. నిందితులను పట్టుకొనుటకు కృషి చేసిన మానకొండూరు ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ మరియు సిబ్బందిని కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ అభినందించారు.

# ఉత్తమ సేవ పథకానికి ఎంపికైన ఏఎస్ఐ అలీముద్దీన్

**అభినందించిన జిల్లా ఎస్పి అశోక్ కుమార్**



కోరుట్ల జూన్ 23 (ప్రజాజ్యోతి): విధి నిర్వహణలో భాగంగా కష్టపడి పని చేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఉత్తమ పోలీస్ సేవా పతకానికి జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అలీముద్దీన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ అలీముద్దీన్ ను ఎస్పి అశోక్ కుమార్, కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై కిరణ్ కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తిరుపతి,శ్రీధర్,సాగర్,రాజేష్ నాయక్,శ్రీనివాస్ లు అభినందించారు. ను పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకు అందుకోనున పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సుడా'లో అక్రమ నియామకాలపై విచారణ జరిపించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) లో జరుగుతున్న అక్రమ నియామకాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగ పునరావాస కేంద్రంగా నాటి చైర్మన్ 'సుడా' కార్యాలయాన్ని మార్చేశారని ఆరోపించారు. ఏడు మంది అనర్హులకు దొడ్డి దారిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం 2017 లో ఏర్పాటు చేసిన శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం నందు సెప్టెంబర్ 2023 లో అప్పటి సూడా చైర్మన్ వద్ద పని చేసే కుటుంబీకులలో 5 మంది వ్యక్తులను ఔట్ సోర్సింగ్ ద్వారా నియామాకాలకు నియమ నిబంధనలు పాటించకుండా అక్రమముగా నియమించారని ఆరోపించారు. ఈ నియామాకాలకు సంబంధించి గత ప్రభుత్వము నుండి ఎలాంటి ఆదేశాలు లేకుండా, నోటిఫికేషన్ లేకుండా చైర్మన్ ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ ఐదు మంది ఎలాంటి నైపుణ్యత ఉన్న వారు కూడా కాదని తెలుస్తుందన్నారు. ఇదే అదునుగా భావించి ఇప్పుడున్న వైస్ చైర్మన్ తన తరుపున ఒక వ్యక్తిని నియమించినట్టు తెలుస్తుందన్నారు. తామేం తక్కువ కాదన్నట్టు అధికార పార్టీ ఏం ఎల్ ఏ ద్వారా మరోకరిని ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించారని ఆరోపించారు. ప్రభుత్వం నుండి సుడ ఏర్పడ్డ నాటి నుండి ఇప్పటివరకు చిల్లిగవ్వ కూడా రాలేదని, ప్రజలు కట్టే పన్నుల ద్వారా మాత్రమే సుడా కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. బిల్డింగ్ పర్మిషన్స్ ఇతరత్రా అనుమతుల ద్వారా వచ్చే నిధులతోనే సుడా నడుస్తుందన్నారు. సుమారు72 గ్రామాల నుండి వివిధ అనుమతుల రీత్యా వచ్చే డబ్బుతో పై ఐదుగురికి నెలకు ఒక్కొక్కరికి గత ఏడాది సెప్టెంబర్ నుండి 20 వేల రూపాయల చొప్పున జీతం రూపములో చెల్లించుచున్నారన్నారు.ఈ డబ్బులకు ఎలాంటి ఆడిట్ లేదని ఆరోపించారు.ఇప్పటి వరకు సుమారు 7, 25,000 రూపాయలు విత్ డ్రా చేసినట్లు తెలుస్తుందన్నారు. మరో ఇద్దరికీ నెలకు 25 వేల రూపాయల చొప్పున సుడా జనరల్ ఫండ్ నుండి జీతం ఇచ్చుటకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలుస్తుంది అన్నారు. ప్రభుత్వ ఆదాయం నకు గండి కొడుతూ ప్రతి నెల దాదాపు పాత 5 మందికి 1లక్ష రూపాయలు నెలకు,కొత్తగా వచ్చిన 2 మందికి 50 వేల రూపాయలు నెలకు మొత్తం 1,50,000 వేల రూపాయలను నిభందనలకు తూట్లు పొడిచి ప్రభుత్వ ధనాన్ని వృధాగా ఖర్చు చేస్తున్నారన్నారు. దీని వెనుక ఒక జిల్లాస్థాయి ఉన్నత అధికారి పాత్ర ఉన్నట్లు తెలుస్తుందన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.



# రాజన్న ఆలయం.. వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**భక్తులకు వేగంగా దర్శనం అయ్యేందుకు చర్యలు**
**రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయాలి**
**మూలవాగు పై వంతెన పనులు చేపట్టాలి**
**రాజన్న కోడెల సంరక్షణకు అన్ని ఏర్పాట్లు చేయాలి**
**వేములవాడలో రోడ్ల విస్తరణ పనులు త్వరగా మొదలు పెట్టాలి**
**సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**లిహాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**



వేములవాడ రాజన్న ఆలయం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వేములవాడలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ, అధికారులతో కలిసి ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా విప్, కలెక్టర్ స్వామివారి ఆలయానికి వెళ్ళగా, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్, కలెక్టర్కు ఆశీర్వచనం అందజేశారు.



అనంతరం విప్ మాట్లాడారు. గతంలో సమీక్షించిన పనులను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు బ్రేక్ దర్శనం ఏర్పాట్లను మొదలుపెట్టాలని దీని కోసం పనులు పూర్తి చేయాలని విప్ సూచించారు.

**ఆధునిక పద్ధతుల్లో షెడ్లు...** వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతి పాత్రమైన కోడె మొక్కుల్లో కీలకమైన గోవుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని విప్ ఆదేశించారు. వందలాది గోవులను సంరక్షచేలా ఆధునిక పద్ధతుల్లో షెడ్లు నిర్మించాలని ఆదేశించారు. అలాగే గోశాల మొత్తం ఫ్లోరింగ్ సీసీ చేయించాలని, గోవులకు దాన, పచ్చిగడ్డి పెట్టాలని సూచించారు.

**ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి...** వేములవాడ గుడి చెరువు అభివృద్ధి పనులు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని విప్ ఆదేశించారు. ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను విప్, కలెక్టర్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి, క్షేత్రస్థాయిలోపరిశీలి చేశారు.పాతఆధునిక టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నటరాజ విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు.

**నూతన గదుల నిర్మాణం...** రాజరాజేశ్వర స్వామి వారికి భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం నూతన వసతి గృహాల నిర్మించాలని ఆదేశించారు. గుడి చెరువులో 100 గదుల నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ సమీపంలో గదుల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించి అందుకు స్థల పరిశీలన చేశారు. పోచమ్మ ఆలయ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

**వేములవాడ రెండో బై పాస్ లో 60 స్టాల్స్...** లివేములవాడ రెండో బై పాస్ రోడ్డు లో రూ. 70 లక్షలతో 60 స్టాల్స్ నిర్మించనున్నమని విప్ తెలిపారు. కూరగాయల విక్రేతలకు అనువుగా ఉండేలా ఈ పనులు చేపట్టనూనమని వివరించారు.

**రోడ్డు విస్తరణ ప్రత్యేక ప్రణాళిక...** వేములవాడ పట్టణ ప్రజ లతో పాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా వేములవాడ మూలవాగు బ్రిడ్జి తో పాటు బ్రిడ్జి నుండి గుడి ముందర వరకు మొదటి ఫేజ్ లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సూచించారు. రోడ్డు విస్తరణతో పాటు మూలవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు.

**మురుగు నీరు చేరకుండా చర్యలు...** వేములవాడ గుడి చెరువు, మూలవాగు లో పట్టణంలోని మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని విప్ సూచించారు. చెక్కపల్లి క్రాస్ రోడ్, రెండో బైపాస్ రోడ్డులోని పార్క్ వద్ద మూలవాగులో కలుస్తున్న మురుగు నీటిని విప్, కలెక్టర్, అధికారులు పరిశీలించారు. పిల్ల కలువల ద్వారా గుడి చెరువు లో మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని, ఎస్ టీ పీ ప్లాంట్ నిర్మించి, నీటిని శుద్ధి చేసి వదలాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఈఓ రామకృష్ణ, ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి నివాళులర్పించిన బిజెపి నాయకులు



జమ్మికుంట, జూన్ 23 (ప్రజా జ్యోతి ): భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఇల్లందకుంట పరిసర ప్రాంతంలో చెట్లను నాటారు... ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని, హిందుత్వ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించేవాడని, నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత కష్టమైనా పోరాడే తత్వం వున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తన రాజకీయ జీవితాన్ని జాతీయ కాంగ్రెస్ పార్టీతో ప్రారంభించి, అనతికాలంలోనే నెహ్రూ నాయకత్వంలో ఏర్పడ్డ భారత ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా శ్యామప్రసాద్ ముఖర్జీ పనిచేశాడని, కానీ ఆనాడు ప్రధానిగా ఉన్న జవహర్ లాల్ నెహ్రూ తీసుకున్న ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా 1949లో తన మంత్రి పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి1951 జనసంఘ్ పార్టీని స్థాపించి దానికి వ్యవస్థాపక అధ్యక్షుడిగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ పనిచేశాడని తెలిపారు. దేశంలోనే తొలి హిందువాద రాజకీయ పార్టీగా జనసంఘ్ ఏర్పడిందని తెలిపారు.అతని ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని తిరుపతి రెడ్డి తెలిపారు. ప్రతి బిజెపి కార్యకర్త శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా, అతను చూపిన దారిలో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎండి షఫీ,కంకణాల సురేందర్ రెడ్డి, కంకణాల రవీందర్ రెడ్డి, కొక్కుల దేవేందర్, ఉప్పు దుర్గయ్య,బొమ్మడి శ్రీధర్ రెడ్డి, సాయి రెడ్డి, సతీష్ యాదవ్, నర్ర మధుకర్, కోమల్ రెడ్డి, జగన్ రెడ్డి, రాజయ్య,విశ్వేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# మృతిని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

జమ్మికుంట,జూన్ 23 (ప్రజా జ్యోతి) : హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో బోయిని కుమారస్వామి మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..హుజురాబాద్ నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ ఇంచార్జ్ బోయిని హనుమాన్ ప్రసాద్ తండ్రి కుమారస్వామి మృతి చెందగా ఆదివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరై మాట్లాడుతూ కుమారస్వామి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేసే ఎన్ ఎస్ యు ఐ నాయకులు హనుమాన్ ప్రసాద్ కు అన్ని విధాల అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా ఆయన వెంట మేము ఉంటామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్



పార్టీ నాయకుల తో పాటు జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బిజెపి ఆధ్వర్యంలో 'బలిదాన్ దివస్' వేడుకలు

కోరుట్ల జూన్ 23 (ప్రజాజ్యోతి): భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్గిల్ చౌక్ వద్ద ఆదివారం బలిదాన్ దివస్ వేడుకలు నిర్వహించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ చలెంగే" (ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జాతీయ చిహ్నాలు) ఉండకూడదని నినదించిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం అని అన్నారు. దేశం కోసం, భారతీయ జనతా పార్టీ కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి



ఇట్యాల నవీన్, బిజెపి సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్, చిరుమళ్ళ ధనుంజయ్, కస్తూరి లక్ష్మీనారాయణ, ఇందూరి సత్యం, పోతుగంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, కంటం ఉదయ్, ముల్క ఆంజనేయులు, చింతకింది గోపాల్, మ్యాకల గణేష్, మంగలి రమేష్, అజయ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ దళపతి కామ్రేడ్ చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న)కి విప్లవ జోహార్లు

## సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ

సిరికొండ, జూన్ 23 (ప్రజా జ్యోతి): విప్లవోద్యమ దళపతి, ప్రజాపంథా ప్రతిఘటనోద్యమ దళపతి కామ్రేడ్ చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న) అని ఆయన అమరత్వానికి విప్లవ జోహార్లు అని సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ అన్నారు. ఆదివారం నాడు సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో కామ్రేడ్ చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న) 23వ వర్ధంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ చంద్ర కృష్ణ మూర్తి (ఎల్లన్న) చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి రెడ్ సెల్యూట్ తో జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పి. రామకృష్ణ మాట్లాడుతూ....... విప్లవోద్యమంను కాపాడుకోవడానికి జీవితాన్ని త్యాగం చేసిన విప్లవ యోధుడు,రాష్ట్ర వ్యాపిత విప్లవోద్యమంలో అతివాదం,మితవాదంపై అలుపెరగని పోరాట స్ఫూర్తితో ముందునిలిచిన యుద్ధవీరుడుఅని ఆయన కొనియాడారు.ఒకవైపు అతివాదులు మావోయిస్టులు,మిత్రులు విమోచన పార్టీ, విప్లవప్రతి ఘాతకులు, ప్రజాప్రతిఘటన గ్రూప్ వాళ్ళు విప్లవోద్యమంపై సాయుధ దాడులు చేస్తుంటే వీరోచితంగా సాయుధంగానే ఎదుర్కొని త్రిప్పి కొట్టిన ధైర్యశాలి కామ్రేడ్ చంద్రా కృష్ణమూర్తి(ఎల్లన్న) అని ఆయన అడవి ఉద్యమానికి ఆయువు పట్టులాంటివాడు అని, ఆయన నేటితరం విప్లవ శ్రేణులకు ఆదర్శ విప్లవ నేత అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్,సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్. దామోదర్, జి. సాయిరెడ్డి, మండల నాయకులు ఎం. లింబాద్రి, బి. కిశోర్, ఈ. రమేష్, ఎస్. కిషోర్, జె. బాల్ రెడ్డి, జె.. ఎర్రన్న, సాయిలు, శ్రీకాంత్, శ్రీనివాస్, బాల్ రాజ్, పిడియస్యు మండల నాయకులు ఏ. ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జగిత్యాల ప్రతినిధి : జూన్ 23 ( ప్రజాజ్యోతి ): వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకే చోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగులు స్థిరపడగా, మరి కొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఉన్నత పాఠశాల 1990-91 లోని పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కరీంనగర్ లోని ఆహా రెస్టారెంట్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి, ఆత్మీయ పలకరింపు, ఆ లింగన్న నడమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు... 33 సంవత్సరాలు తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. చాలా రోజుల తర్వాత కలుసుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కరోన,ఇతర కారణాలతో మృతి చెందిన తోటి స్నేహితులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారికి నివాళులర్పించారు.ఇక నుంచి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడం తోపాటు ఈ మధుర జ్ఞాపకాలు తమ తమ సెల్ ఫోన్లో బంధించుకున్నారు..అనంతరం అందరూ స్నేహితులు 33 సంవత్సరాలు గడిచిన సందర్భంగా తోటి స్నేహితులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆబిద్ రషీద్, సాన వినోద్, నరేష్, శరత్, రాజశేఖర్, రామ్మోహన్, మల్లేశం, హరీష్, వనీ, కాశీనాథం,నాదీమ్, గాజుల మహేష్, వేణుగోపాల్, సత్యం, సాజీద్, గంప శ్రీనివాస్, గంగాధర్, గోపాల్, వెంకన్న, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీనాథ్, సంతోష్, కళాధర్, సట్ల శ్రీనివాస్, గోలి శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీధర్, నరహరి, మోసిన్, రాజ రఘునందన చారి, సతీష్, కళాధర్, బద్రి నరేష్, హరీష్, సతీష్, రంగారావు, మల్లేశం, కాశీనాథ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో

# స్థానిక విద్యార్థులకు సీట్లు కేటాయించాలి

**లేనియెడల మరొక ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలి..**

**లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్...**

కోనరావుపేట జనవరి 23 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ పాఠశాలను లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలల్లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సిలబస్ ను ఇటీవలే అనుసంధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రక్రియ వల్ల స్థానిక జిల్లా మరియు ట్రైబల్ విద్యార్థులకు ఆ పాఠశాలలో చదువుకోవడానికి అడ్మిషన్లు దొరకడం లేదని తెలిపారు. దీనితో స్థానికంగా ఉంది సిలబస్ చదువుకొనాలనుకునే విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. సెంట్రల్ సిలబస్ చదివే విద్యార్థుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరొక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్, కుమ్మరి దిలీప్, వెంకటేష్, జింక రాజేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

